## నూతన జీపీ ఏర్పాటు చేయాలని వినతి

బోథ్, జనవరి 7: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పార్డి(కే) గ్రామ పంచాయతీలోని గోల్లాపూర్, మామిడిగూడ, గొల్లాపూర్ తండా గ్రామాలను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని మంగళవారం ఎంపీడీవో రమేశ్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ బోథ్ ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మెస్రం లాలూ రామ్, తొడసం ముత్యం, మెస్రం దత్తు ఉన్నారు.

## హైబీచ్ టీవీ అవార్డులో ఉత్తమ పాఠశాలగా మన్నూర్

గుడిహత్నూర్, జనవరి 7 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మన్నూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైబీచ్ టీవీ ఎడ్యుకేషన్ అవార్డుకు ఎంపికైంది. హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన హైబీచ్ టీవీ అవార్డులో ఆదిలాబాద్ జిల్లా స్థాయిలో మన్నూర్ పాఠశాల ఉత్తమ పాఠశాలగా గుర్తించారు. పాఠశాల హెచ్‌ఎం ఎస్ సంతోష్‌కుమార్, ఎంఈవో ఆర్ ఉదయ్‌రావ్ అవార్డులు అందుకున్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఏఎస్‌పీ డీ రాధరెడ్డి, ఏడీ వనజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

ఎదులాపురం, జనవరి 7: ఆదిలాబాద్‌లోని దస్నాపూర్‌లో కడదారపు సంటెన్నకు చెందిన ఇస్త్రీ షాపు సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు కాలిపోయింది. మూడు ఇస్త్రీ పెట్టెలతో పాటు ఫ్యాన్, టెబుళ్లు, కూర్చీలు, బట్టలు దగ్ధమయ్యాయని బాధితుడు వాపోయాడు. ప్రమాదంలో దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సామాజికవేత్త ముడుపు మౌనిశ్‌రెడ్డి బాధితుడిని పరామర్శించి, రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## నిషేధిత మాంజా దారాలను వాడరాదు

ఖానాపూర్, జనవరి 7: పతంగులు ఎగురవేసే వారు నిషేధిత చైనా సింథటిక్ మాంజా దారాలను వాడరాదని ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ సూచించారు. మంగళవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పతాంగులకు ఉపయోగించే సింథటిక్ మంజాధారాల వల్ల పర్యావరణానికి, పక్షులకు, వాహనదారులకు ఇబ్బంది కల్గుతుందని అన్నారు. మాంజాదారాల వినియోగంపై సర్కారు పూర్తిగా నిషేధం విధించిందని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మాంజాదారాలను విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కుభీర్, జనవరి 7: నిర్మల్ జిల్లా కుభీర్‌లోని తహసీల్ కార్యాలయంలో ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ 76 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ అశోక్ కుమార్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్, బీఆర్‌ఎస్ నాయకుడు రేకుల గంగాచరణ్, సాంవ్లి రమేశ్, ప్యాట లక్ష్మణ్, బందెల శంకర్, గోపీచంద్ పాల్గొన్నారు.

## ఎఫ్‌ఎల్ఎన్ బాక్సుల పంపిణీ

నిర్మల్ అర్బన్, జనవరి 7: సమగ్ర శిక్షా కింద నూతన విద్యావిధానంలో భాగంగా ఐఐటీ గాంధీనగర్ ద్వారా మంజూరు చేయబడిన ఎఫ్‌ఎల్‌ఎన్ బాక్సులను పాత డీఈవో కార్యాలయంలో మంగళవారం విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఎంపిక చేయబడిన 147 పాఠశాలలకు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవోలు నాగేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు, విద్యాశాఖ సమన్వయకర్త నర్సయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి

లక్ష్మణచాంద, జనవరి 7: ఇందిరమ్మ ఇండ్ల సర్వే బుధవారం లోగా పూర్తి చేయాలని ఎంపీడీవో రాధిక పేర్కొన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా లక్ష్మణచాందలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిగిలిపోయిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను బుధవారంలోగా వందశాతం పూర్తి చేయాలని సూచించారు. నర్సరీలో మొక్కల పెంపకానికి నాణ్యమైన విత్తనాలు, ఈత మొక్కలు పెంచాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో అమీర్‌ఖాన్ పాల్గొన్నారు.

## జీవిత బీమా కలిగి ఉండాలి

జైనథ్, జనవరి 7: మహిళా సంఘాల సభ్యులందరూ జీవితబీమా పథకంలో చేరాలని నాబార్డు బ్యాంకు కన్వీనర్ అశోక్‌కుమార్ సూచించారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా సాత్నాల మండలం మాంగూర్లలో మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఇక్కడ బ్యాంక్ మేనేజర్ సంతోష్, ఏపీఎం భగవాండ్లు, సీసీ శ్రీనివాస్‌రెడ్డి, వీవోఏ రామారావ్ ఉన్నారు.

## గురుకులాల ప్రవేశం కోసం కరపత్రాలు అందజేత

సారంగాపూర్, జనవరి 7: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని జామ్ బాలికల గురుకుల విద్యాలయం ఆధ్వర్యంలో 2025–26 సంవత్సరంలో ఐదో తరగతి గురుకులాల ప్రవేశాల కోసం మంగళవారం వివిధ పాఠశాలల్లో పీసీఈ శ్రీగాదే గోవర్ధన్ కరపత్రాలు అందజేశారు. స్వర్ణ, జౌవుళి, కౌట్ల(బీ), రాంసింగ్‌తండా, జామ్ ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కరపత్రాలు ఉపాధ్యాయులకు అందజేశారు. అలాగే గురుకులాల ప్రవేశ పరీక్షపై కూడా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT BHAINSA**
**I.A.No.325 of 2023**
**In**
**O.S.No.06 of 2020**

**Between:**
Sunchulolla Laxmibai W/o. Chinnanna, Age: 54 Years, Occupation: Agril, R/o. Dodarna village, R/M. Kubeer, Dist: Nirmal. ... Petitioner/Plaintiff

\\ AND \\

1. Mattewar Eerappa@ Babu S/o. Ramulu, age 60 years, Occ: Agril, R/o. Dodarna village, R/M. Kubeer, Dist: Nirmal.
2. Mattewar Hamsabai W/o. Chandu, age 35, years, Occ: Housewife, R/o. Dodarna village, R/M. Kubeer, Dist: Nirmal.
3. Yeddulolla Praveen S/o. Gangaram, 33, years, Occ: Agril, R/o. near bus stand, Kubeer, Dist: Nirmal.
4. Kondapur Mantiha W/o. Muthhanna, age 30, years, Occ: Housewife, R/o. Edbid village, R/M. Mudhole, Dist: Nirmal.
5. Gonewad Anushabai W/o. Balaji, age 34 years, Occ: Housewife, R/o. Kolhari village, Tq: Kinwat, Dist: Nanded.
6. Dhumpalwar Sayyaji S/o. Uttham, age 32 years, Occ: Agril, R/o. Dodarna village, R/M. Kubeer, Dist. Nirmal.
7. Dhamnewad Sunitha W/o. Vijay, age 30 years, Occ: Housewife, R/o. Kirdi village, near bus stand, Tq: Kinwat, Dist: Nanded.

... Respondents/Defendants

Whereas plaintiff filed a suit for partition and separate possession for the suit schedule properties in above suit against the defendants, the defendant No.5 & 7 are intentionally avoiding the summons, so the plaintiff filed a petition under Order V Rule 20 for paper publication to effective serving of summons to defendant No.5 & 7, the said I.A.No.325 of 2023 was allowed and Hon'ble court directed the plaintiff for paper publication and case is posted on 08-01-2025 for appearance of defendant No.5 & 7 or any interested persons should take notice and appear before this Hon'ble court on said date, in default of appearance on the day aforesaid the suit will be heard and decide as per law (By order).

**Sd/- SUPERINTENDENT**
**(Court of Junior Civil Judge at Bhainsa)**
**(Through T.RAVINDER SINGH Advocate, Bhainsa.)**

# రమేశ్ సేవలు మరువలేనివి



రమేశ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న, నాయకులు

ఎదులాపురం, జనవరి 7 : రాజకీయాల్లో చిత్తశుద్ధితో పని చేసిన రోకండ్ల రమేశ్ సేవలు మరువలేనివని మాజీమంత్రి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న పేర్కొన్నారు. పార్టీ సీనియర్ నేత రమేశ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మంగళవారం ఆదిలాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. బీఆర్‌ఎస్, అఖిల పక్ష, రైతు సంఘాల ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు హాజరై రమేశ్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి జోగు రామన్న మాట్లాడుతూ 1984లో రమేశ్ చేతుల మీదుగానే టీడీపీ సభ్యత్వం తీసుకుని, తాను రాజకీయ ప్రవేశం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆనాటి నుంచి తనకు ఆప్తమిత్రుడిగా, సోదరుడిగా మెలుగుతూ రాజకీయ ప్రస్థానం కొనసాగించామన్నారు. రమేశ్ అందించిన స్ఫూర్తి ఎప్పటికీ నిలిచిపోతుందని, ఆయన సేవలు మరవలేనివన్నారు. కార్యక్రమంలో విజ్జగిరి నారాయణ, సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్, సీపీఐ నాయకుడు దేవీదాస్, డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేశ్, బహుజన అఘాడి మంచ్ నాయకుడు సందీప్, రైతు సంఘం నాయకులు బండి దత్తాత్రి, పోశెట్టి, కొండ రమేశ్, సంగెపు బొర్రన్న, అన్నమొల్ల కిరణ్, బొజ్జ ఆశన్న, సచిన్, బీఆర్‌ఎస్ నాయకులు యాసం నర్సింగరావు, యూనిస్ అక్బానీ, లింగారెడ్డి, సాజీదుద్దీన్, మెట్టు ప్రహ్లాద్, జహూర్, కస్తాల ప్రేమల పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కూలి మృతి



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐ

బోథ్, జనవరి 7: ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లోని స్వప్న జిన్నింగ్ మిల్లులో ప్రమాదవశాత్తు ఓ కూలిపై గటాన్ పడి మృతి చెందాడు. ఎస్ఐ ఎల్ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్‌లోని ఖుర్షిద్‌నగర్ కాలనీకి చెందిన గైక్వాడ్ సంతరామ్(54) రెండు నెలలుగా స్థానిక స్వప్న జిన్నింగ్‌లో కూలిగా పని చేస్తున్నాడు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో జిన్నింగ్ ఆవరణలో దీపక్ అనే మరో కూలితో కలిసి పత్తి గటాన్‌లు ఒక క్రమంలో పెడుతుండగా, ప్రమాదవశాత్తు 1.70క్వింటాళ్ల బరువున్న గటాన్ సంతరామ్‌పై పడింది. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బోథ్‌లోని సీహెచ్‌సీకి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంతరామ్ భార్య గాయక్వాడ్ నీలాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా, ఘటనా స్థలాన్ని బోథ్ సీఐ వెంకటేశ్వర్‌రావు సందర్శించారు.

### విశ్రాంత ఉద్యోగి అదృశ్యం

ఎదులాపురం, జనవరి 7: ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రవీంద్ర నగర్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి చందలె భీమ్‌సింగ్ అదృశ్యమైనట్లు వన్‌టౌన్ సీఐ సునీల్‌కుమార్ తెలిపారు. భీమ్‌సింగ్ సోమవారం కటింగ్ షాపునకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పాడు. సాయంత్రం వరకు కూడా ఇంటికి తిరిగి రాలేదు. మంగళవారం అతడి కొడుకు చందలె రాజసింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సునీల్‌కుమార్ తెలిపారు.

### ఒకరిపై కేసు నమోదు

సోన్, జనవరి 7 : నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామ జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఉల్లెంగుల గజ్జారాంతో న్యాకిడి ఆదిత్య గొడవ పడి కర్రతో కొట్టగా కేసు నమోదు చేసినట్లు నిర్మల్ రూరల్ ఎస్ఐ లింబాద్రి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... న్యాకిడి ఆదిత్య తండ్రి బక్కన్న తల్వేద పాఠశాలలో పని చేసి మృతి చెందగా దానికి సంబంధించిన బిల్లులు జడ్పీహెచ్‌ఎస్ వెంగ్వాపేట్ పాఠశాలలో చేయాల్సి ఉండగా మంగళవారం ఉదయం పాఠశాలకు బక్కన్న కుమారుడు వెళ్లాడు. కరెంట్ లేదని మళ్లీ రావాలని ప్రధానోపాధ్యాయుడు చెప్పగా తిరిగి 11.30 గంటలకు పాఠశాలకు వచ్చి ఎందుకు బిల్లులు చేయడం లేదని గొడవ పడి కర్రతో గాయపరిచాడు. ప్రధానోపాధ్యాయుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిర్మల్ రూరల్ ఎస్ఐ తెలిపారు.

### డీఈవోకు గుండెపోటు: హైదరాబాద్‌కు తరలింపు

ఎదులాపురం, జనవరి 7: జిల్లా విద్యాశాఖ అధికారి టామ్నే ప్రణీత గుండెపోటుకు గురయ్యారు. కుటుంబీకులు ఆమెను పట్టణంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో సోమవారం రాత్రి చేర్పించారు. దవాఖానలో చికిత్స పొందుతున్న డీఈవోను మంగళవారం కలెక్టర్ రాజర్షి షా పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి.. ఆందోళనకు గురికావద్దని భరోసానిచ్చారు. మెరుగైన చికిత్స అందిస్తున్నారని.. ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం డీఈవోను హైదరాబాద్‌కు తరలించారు.

### పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఇంద్రవెల్లి, జనవరి7: పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలోని పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఫిర్యాదుల విభాగంతో పాటు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పని తీరుపై ఆరాతీశారు. పలు రకాల రికార్డులు పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలు, నేరాల నియంత్రణపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆమె వెంట ఉట్నూర్ సీఐ మొగిలి, ఎస్ఐ సునీల్ ఉన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగానికి యువకుడు ఎంపిక

ఖానాపూర్ టౌన్, జనవరి 7: నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని విద్యానగర్ కాలనీకి చెందిన తిరునగరి సుధీర్ జెన్‌కోలో కెమిస్టు ఉద్యోగానికి ఎంపికయ్యాడు. 2024 జూలైలో నిర్వహించిన జెన్‌కోలో ఏఈ, కెమిస్టు ఉద్యోగ నియమాక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్‌లో కెమిస్టుగా ఉద్యోగాన్ని సాధించాడు. సుధీర్‌ను పట్టణ ప్రజలు అభినందించారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ఇచ్చోడ(బజార్‌హత్నూర్), జనవరి 7: ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆటో బోల్తా పడి ఒకరు మృతి, పలువురికి గాయాలైన ఘటన మంగళవారం ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ అప్పారావ్ తెలిపిన వివరాల ప్రకారం.. దేగామ గ్రామంలోని అడెల్లి పోచమ్మ ఆలయంలో పూజలు చేసుకుని తిరిగి వస్తున్న క్రమంలో గిర్నూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆటో అదుపు తప్పి మూలమలుపు వద్ద బోల్తా పడగా ఆడెళ్ల అనే మహిళ మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయలయ్యాయి. మరో ముగ్గురికి స్వల్ప గాయలయ్యాయి. క్షతగాత్రులను రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎదులాపురం, జనవరి 7: ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఖోడద్ నుంచి ఎలక్ట్రిక్ వాహనంపై ఆదిలాబాద్‌కు వస్తున్న శ్రవనే రవి(37)ను అంతర్రాష్ట్ర రహదారిపై మంగళవారం మ్యాక్స్ వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రవిని 108లో రిమ్స్‌కు తరలించగా మార్గమధ్యంలో మృతి చెందాడు. రవి భార్య వీణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్ఐ ముజాహిత్ తెలిపారు.

### బైక్‌పై నుంచి పడి..

సోన్, జనవరి 7 : నిర్మల్ జిల్లా సోన్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన తిరుపతి(49) బైక్‌పై నుంచి పడి మృతి చెందినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... తిరుపతి మాదాపూర్ గ్రామ శివారులో చేపలు పట్టేందుకు వెళ్లి తిరిగి ఇంటికి బైక్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డుపై పడిపోవడంతో గమనించిన స్థానికులు వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### చికిత్స పొందుతూ మృతి


ఎదులాపురం, జనవరి 7: ఆదిలాబాద్‌లోని చిల్కూరి లక్ష్మీనగర్‌కు చెందిన జంజల్కర్ అమోల్(30) చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్‌రావ్ తెలిపారు. చిల్కూరి లక్ష్మీనగర్‌కు చెందిన సలీం అలియాస్ కలీం సోమవారం అదే కాలనీకి చెందిన జంజల్కర్ అమోల్‌ను వేధింపులకు గురి చేశాడు. మనస్తాపానికి గురైన అమోల్ ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన రిమ్స్‌కు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. అమోల్ అన్న సందీప్ ఫిర్యాదు మేరకు ఖలీంను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

ఎదులాపురం, జనవరి 7: చైనా నుంచి కొత్త వైరస్ హెచ్‌ఎంపీవీ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. నిక్షయ్ వంద రోజుల టీబీ స్క్రీనింగ్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఉద్యోగులకు టీబీ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య పరీక్షలు చేయించుకుని, మాట్లాడారు. చైనా నుంచి వచ్చిన కొత్త వైరస్ బెంగళూరులో వ్యాప్తి చెందుతుందన్నారు. వృద్ధులు, చిన్నారులు రద్దీ ప్రదేశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టీబీ నియంత్రణలో భాగంగా నిక్షయ్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో 200మంది ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఇక్కడ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, టీబీ జిల్లా నివారణ అధికారి డాక్టర్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

### అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

భారత వైమానిక దళంలో చేరేందుకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా సూచించారు. భారత వాయుసేనలో అగ్నివీర్ వాయుగా చేరేందుకు ఈ నెల 7 నుంచి 27వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులపై మంగళవారం ఎస్టీయూ భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి



టీబీ స్క్రీనింగ్ ప్రోగ్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. అంతకు ముందు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. భారత వాయుసేనలో అగ్నివీర్ వాయుగా చేరేందుకు 2005 జనవరి 1 నుంచి 2008 జులై 1 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఇక్కడ జిల్లా సైనిక సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు, సెలెక్టర్ సెంటర్ సెర్జియంట్ ఎల్డీ జట్, కార్పొరల్ ఎన్ సందీప్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శంకర్ దాస్, మేజర్ డాక్టర్ కరుణాకర్, క్యాప్టెన్ మజర్ హుస్సేన్, న్యాయవాది విశ్వనాథ్, ఎంవీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చైనా మాంజా నిషేధం

- నిర్మల్ ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల
- జిల్లాలోని పతంగుల దుకాణాలు తనిఖీ చేసిన పోలీసులు



నర్సాపూర్ (జీ): దుకాణంలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

నిర్మల్ అర్బన్, జనవరి 7 : నిర్మల్ జిల్లాలో చైనా మాంజను నిషేధించామని ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చైనా మాంజా విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీ చేస్తారని పేర్కొన్నారు. చైనా మాంజాలతో పర్యావరణానికి విపత్తుగా మారడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. విక్రయించిన మాంజాతో ఏదైనా ప్రమాదాలు జరిగితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా నిలువ చేసిన అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. చైనా మాంజా విక్రయిస్తే డయల్ 100కు సమాచారం అందించాలని వారి పేర్లు వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

### చైనా మాంజాను అమ్మితే కఠిన చర్యలు

కడెం,జనవరి7: చైనా మాంజాను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కృష్ణా సాగర్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కడెంలో పలు దుకాణాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా మాంజాను వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, దానిని వాడిన, అమ్మిన, నిల్వ, రవాణా చేసిన చట్ట ప్రకారం శిక్షలు తప్పవని హెచ్చరించారు. చైనా మాంజా వాడకంపై పిల్లలు, ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. చైనా దారం అమ్మిన, వాడిన 8712659525 నంబర్‌కు సమాచారాన్ని అందించాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది, తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్/లోకేశ్వరం/బాసర/నర్సాపూర్ (జీ)/భైంసా/ సోన్, జనవరి7: నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌తో పాటు మండలంలోని రేవోజిపేట, పెర్కపల్లె గ్రామాల్లోని పతంగుల దుకాణాలను ఎస్ఐ శంకర్, లోకేశ్వరంలోని పలు దుకాణాలను ఎస్ఐ అశోక్, ఏఎస్ఐ దిగంబర్, బాసరలోని దుకాణాలను ఎస్ఐ గణేశ్, నర్సాపూర్(జీ)లోని పతంగుల దుకాణాలను ఎస్ఐ సాయికిరణ్, భైంసాలోని దుకాణాలను సీఐ గోపినాథ్, సోన్ మండలంలోని గ్రామాల్లోని కిరాణా దుకాణాలను సీఐ నవీన్‌కుమార్ తనిఖీ చేశారు. చైనా మాంజాలను విక్రయించిన, వినియోగించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బీఆర్‌ఎస్ లీడర్లను టార్గెట్ చేయడం పిరికిపంద చర్య

భైంసా, జనవరి 7 : బీఆర్‌ఎస్ లీడర్లను టార్గెట్ చేయడం పిరికిపంద చర్య, సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో ఎమ్మెల్సీ కొనుగోలు వ్యవహారంలో అడ్డంగా సీఎం రేవంత్ రెడ్డి దొరికిపోయిన విషయం మరిచిపోవద్దన్నారు. రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందన్న ఉద్దేశంతో రేవంత్ రెడ్డి కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసిందన్నారు. ఇందులో భాగంగానే బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అరెస్టు చేయాలని చూస్తున్నారన్నారు. దీనిని బీఆర్‌ఎస్ పార్టీ సహించేది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, తగిన బుద్ధి చెబుతామన్నారు.

### కొనసాగుతున్న హమాలీల సమ్మె



సమ్మెలో పాల్గొన్న హమాలీ కార్మికులు

భైంసా, జనవరి 7: నిర్మల్ జిల్లా భైంసాలోని సివిల్ సప్లయ్ హమాలీలు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని, గతంలో కమిషనర్ వద్ద జరిగిన కూలీ రేట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు. అంతేగాకుండా జనసేన పార్టీ నాయకులు సుంకెట మహేశ్ బాబు వీరికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు ముత్యం, రాజు పాల్గొన్నారు.

ఖానాపూర్, జనవరి 7: సివిల్ సప్లయ్ హమాలీ కూలీ రేట్లకు సంబంధించిన జీవోను నిర్లక్ష్యం చేయకుండా కాంగ్రెస్ సర్కారు వెంటనే విడుదల చేయాలని ఖానాపూర్ పౌర సరఫరాల హమాలీ కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో సివిల్ సప్లయ్ గోదాం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీలు చేపట్టిన నిరవధిక సమ్మె 7వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు ఖానాపూర్, కడెం, దస్తురాబాద్ మండలాల రేషన్ డీలర్లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా హమాలీ సంఘం అధ్యక్షుడు పిట్టల భీమేశ్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచాల్సి ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సంబంధిత అధికారులు పెంచిన రేట్ల జీవోను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో డీలర్ల సంఘం నాయకులు సురేశ్, రాజేశ్వర్, శ్రీనివాస్, అజీజ్, హమాలీలు పాల్గొన్నారు.

### పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి



ఎంపీవోకు వినత పత్రం అందజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు, పంచాయతీ కార్మికులు

కడెం,జనవరి 7 : తమను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న కడెం మండలంలోని పెద్దూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం పంచాయతీ కార్మికులు కడెంలోని నిర్మల్–మంచిర్యాల ప్రధాన రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ రెండు నెలలుగా తమ జీతాలను ఆపి అసభ్యకర పదజాలంతో తమను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. వెంటనే పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న మండల పంచాయతీ అధికారి కవిరాజు అక్కడికి చేరుకొని పంచాయతీ కార్మికులతో మాట్లాడారు. తమ సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు ఎంపీవోకి పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకొని, న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు గంగవ్వ, నర్సవ్వ, మల్లేశ్వరి, గంగాధర్, ప్రజా సంఘాల నాయకులు పస్పుల వెంకన్న, సునారికారి రాజేశ్, దుర్గం లింగన్న పాల్గొన్నారు.

### ఆటల పోటీలతో స్నేహభావం

ఇంద్రవెల్లి, జనవరి 7 : గ్రామీణ ప్రాంతంలో నిర్వహించే ఆటల పోటీలతో యువతల్లో స్నేహభావం ఏర్పడుతుందని ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్ పేర్కొన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం దోడంద గ్రామ పంచాయతీ పరిధిలోని దడందతండాలో పవార్ దూద్‌రాంనాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు దూద్‌రాం, హరినాయక్, నాగోరావ్, ఉత్తమ్, రవీందర్, ప్రభత్‌రావ్ పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ చెల్లించాలి

ఇచ్చోడ, జనవరి 7: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం రెమ్యునరేషన్ చెల్లించాలని మంగళవారం టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ తరపున ఎంపీడీవో లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ మండలాధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్, కార్యదర్శి సుభాష్ ఉన్నారు.

### గిరిజన ఆశ్రమ పాఠశాలల తనిఖీ

బేల, జనవరి 7: ఆదిలాబాద్ జిల్లా బేల మండలం చాంద్‌పల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, బాలుర ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ డీడీ జాదవ్ వసంత్‌రావ్ మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలల్లో స్టోర్ రూమ్, డైనింగ్‌హాల్, రికార్డులతో పాటు పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణులు అయ్యేలా సంసిద్ధం చేయాలని హెచ్‌ఎం నీలకంఠను ఆదేశించారు. ఈ సందర్భంగా డీడీని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు సన్మానించారు.

## కరాటేలో రెడ్ బెల్ట్ పొందిన విద్యార్థులు




రెడ్ బెల్ట్ సర్టిఫికెట్లు పొందిన చాణక్య విద్యార్థులు

కుభీర్, జనవరి 7 : నిర్మల్ జిల్లా భైంసాలో జపాన్ కరాటే అసోసియేషన్ చీఫ్ తేజేందర్ సింగ్ బాటియా ఆధ్వర్యంలో ఈ నెల 5న నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్‌లో కుభీర్‌లోని చాణక్య స్కూల్‌కు చెందిన పది మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చి రెడ్ బెల్ట్ సర్టిఫికెట్లు సాధించారు. పాఠశాలకు చెందిన అఖిల, మధుప్రియ, హరిసింగ్, అరుష్, దీక్షిత్, విశాంత్, సాయి సుశాంత్, నిక్షిత్, రిశిక్ చారి, సాకేత్ రెడ్‌బెల్ట్‌తో పాటు సర్టిఫికెట్లు అందుకున్నారు. వీరిని మంగళవారం పాఠశాలలో పీ నరేశ్, పెండ్కర్ సతీశ్, కరాటే మాస్టర్స్ సాయికృష్ణ, ప్రతిక్షలు అభినందించారు.

### మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

నిర్మల్ అర్బన్, జనవరి 7 : మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ముత్యం రెడ్డి అన్నారు. నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో భవన నిర్మాణ కార్మిక శాఖ కుటుంబ సభ్యులకు మూడు నెలల పాటు నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచిత కుట్టు మిషన్, మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో తుమ్మల దేవరావ్, న్యాక్ జిల్లా ఏడీ నాగేంద్రం, జిల్లా ఇన్‌చార్జి రమేశ్, శిక్షకురాలు షాజహాన్ సుల్తానా పాల్గొన్నారు.


### గవర్నర్ వీడియో కాన్ఫరెన్స్

ఎదులాపురం, జనవరి 7: ఎస్ఐసీ నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీ గవర్నర్ దాన కిశోర్ మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా హాజరయ్యారు. గవర్నర్ దత్తత తీసుకున్న ఆదిలాబాద్‌లోని మాంగ్లి, బుర్కి హాబిటేషన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. బుర్కి అంగన్‌వాడీ భవనం, కమ్యూనిటీ హాల్ పూర్తి చేశామని, రోడ్డు నిర్మాణానికి గానూ వాగులపై కల్వర్టుల కోసం ప్రతిపాదనలు పంపాలని ఈఈపీఆర్‌కు శివ కుమార్‌ను ఆదేశించారు.

### విద్యార్థులు చదువుపై దృష్టిసారించాలి

తాంసి, జనవరి 7: విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని ఎంపీడీవో మోహన్‌రెడ్డి, తహసీల్దార్ లక్ష్మి సూచించారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా తాంసిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తహసీల్దార్, బండల్ నాగాపూర్ పాఠశాలను ఎంపీడీవో తనిఖీ చేశారు. పోషణ చర్చలో భాగంగా వంట గదిని పరిశీలించారు, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఇక్కడ ఎంఈవో శ్రీకాంత్, రికార్డ్ అసిస్టెంట్ అడెల్లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

### జాతీయ స్థాయి శిక్షణకు నవీన్ కుమార్ ఎంపిక



నవీన్

భైంసా, జనవరి 7: నిర్మల్ జిల్లా భైంసాకు చెందిన నవీన్ కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మన్మద్‌లో హిందీ టీచర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 8 నుంచి 28వ తేదీ వరకు ఢిల్లీ సీసీఈఆర్‌టీలో జరుగుతున్న జాతీయ విద్యా విధానం 2020పై శిక్షణకు హాజరవుతున్నట్లు ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నవీన్ కుమార్ ఎంపికపై ఉపాధ్యాయులు, విద్యార్థులు, భైంసా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

నార్నూర్, జనవరి 7: విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జీసీడీవో మెస్రం ఛాయ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం అర్జుని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల, కొలాం శాటిలైట్ పాఠశాలను ఆమె సందర్శించారు. తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలు, రికార్డులు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని ఏఎన్ఎంలను ఆదేశించారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జైనథ్, జనవరి 7: జైనథ్, బేల మండలాల్లోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆదిలాబాద్ ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. జైనథ్ మండలం మాంగూర్ల దత్తగూడలో రూ.60లక్షలతో మల్టీపర్పస్ సెంటర్ భవనం, సదల్‌పూర్‌లో రూ.40లక్షలతో పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అదేవిధంగా బేల మండలం పోనాల దేవుజిగూడలో మల్టీ పర్పస్ సెంటర్ నిర్మాణానికి, సైద్‌పూర్‌లో ఆశ్రమ పాఠశాల డార్మెటరీ గదుల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు.